# కేంద్ర సాహిత్య అకాడమీ-అరసం లిటరరీ ఫోరం జయప్రదం




నెల్లూరు, ఆగష్టు 22 (కోస్తా సమయం) : కేంద్ర సాహిత్యఅకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా శాఖ సౌజన్యంతో 22-8-2023 మంగళవారం ఉదయం డికే మహిళా ప్రభుత్వ కళాశాలలో లిటరరీ ఫోరం జరిగింది. అరసం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె కరుణశ్రీ అతిధులకు స్వాగతం పలికారు. విద్యార్థినులు శ్రీలక్ష్మీ , అలేఖ్యా ప్రార్థన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా గిరి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభం చేశారు. ఘనమైన చరిత్ర కలిగిన ప్రాంగణంలో సాహిత్య అకాడమీ తొలితరం తెలుగు రచయితల గ్రంధాలపై ప్రముఖులు ప్రసంగాలు ఏర్పాటు చేసి విద్యార్థినులకు స్ఫూర్తి కలిగించటం చాల సంతోషం అన్నారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ సమన్వయ కర్తగా సభకు అధ్యక్షత వహించి సాహిత్యఅకాడమీ దేశం లోని ఎక్కడో ఒకచోట ప్రతి రోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహణ చేస్తుందన్నారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బాల సాహిత్య వేత్త డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ విశిష్ట అతిధిగ హాజరై భాష సాహిత్యాల గురించి పిల్లలు తెలుసుకోవాలసింది ఎంతో వుందన్నారు. 1978 లో సాహిత్య అకాడమీ అవార్డ్ పొందిన దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వంపై గుంటూరు నుండి విచ్చేసిన డాక్టర్ దివిజాదేవి ప్రసంగిస్తూ భావ కవిత్వ పథ నిర్దేశకుడు , భావ కవిత్వానికి నిలువెత్తు సంతకం కృష్ణశాస్త్రి అన్నారు. వీరి రచనలోవస్తువులు ఆత్మాశ్రయం, వేదన, ప్రకృతి,విరహం, తో మొదలై మానవతా వాదం, జాతీయతావాదం చివరిగా అభ్యుదయ వాదంతో ముగుస్తాయన్నారు. 1965లో అవార్డ్ అందుకున్న రాయప్రోలు సుబ్బారావు రచన మిశ్రమంజరిపై విడవలూరు ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధినేత డాక్టర్ పద్మప్రియ కలగూర గంపలాంటి పలురకాల రుచులున్న పండ్ల బుట్ట మిశ్రమండరి సంపుటి అన్నారు. ఈ ఖండ కృతిలో భావకవిత్వ లక్షణాలుగా చెప్పుకున్న ప్రణయకవిత్వం, ప్రకృతి కవిత్వం, దేశ భక్తి కవిత్వం, సంఘ సంస్కరణ కవిత్వం, స్మృతి-స్తుతి కవిత్వాలు మనకు కనిపిస్తాయన్నారు. 1964లో అవార్డ్ పొందిన గుర్రం జాషువ రచన క్రీస్తు చరిత్రపై కోటకు చెందిన తెలుగు ఉపాధ్యా యుడుకవి డాక్టర్ పెళ్ళూరు సునీల్ మాట్లాడుతూ జాషువా కవిత్వం జీవితం మనకు ఆదర్శనీయాలు అన్నారు. కులాల పంజరాలలో చిక్కుకొని అల్లాడిపోతున్న సమాజాన్ని సాహిత్యంతో ఉద్ధరించిన మహాకవి జాషువా 1963లో క్రీస్తు చరిత్ర కావ్యాన్ని రచించారు. క్రీస్తు చరిత్రలో అవసరం ఉన్నచోట అద్భుతమైన వర్ణాలతో కధకు పరిపుష్టి చేకూర్చాని పద్యాలు గానం చేసి అలరించారు.కేవలం ఆధ్యాత్మిక విషయాలే కాక సామాజిక చైతన్యాన్ని కూడా ఈ గ్రంథంలో పొందుపరిచారని ప్రశంసించారు. 1969 అవార్డ్ గ్రహీత తుమ్మల సీతారామ్మూర్తి రచన మహాత్మకథ గురించి డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య సంక్షిప్త పరిచయం చేసి వందన సమర్పణ చేశారు. అరసం కోశాధికారి అన్నం శివకృష్ణ, కవి శ్రీమన్నారాయణ దొడ్ల కౌశల్యమ్మ మహిళా కళాశాల విద్యార్థినిలు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు.

# 'డీకేడబ్ల్యూ'లో అరసం లిటరసీ ఫోరం



కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం సభ్యులు

నెల్లూరు (విద్య), **ఆగస్టు 22 :** కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏపీ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) సౌజన్యంతో మంగళవారం నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో లిటరసీ ఫోరం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి మాట్లాడుతూ కళాశాలలో సాహిత్య అకాడమీ తొలితరం తెలుగు రచయితల గ్రంథాలపై ప్రసంగాలు విద్యార్థినులకు స్ఫూర్తి కలిగించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషపై పట్టు సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు డాక్టర్ కే కరుణశ్రీ, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుగు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, కోశాధికారి శివకృష్ణ, విడవలూరు ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖ అధినేత డాక్టర్ పద్మప్రియ పాల్గొన్నారు.

# కేంద్ర సాహిత్య అకాడమీ- అరసం లిటరరీ ఫోరం జయప్రదం



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా శాఖ సౌజన్యంతో మంగళవారం డికే మహిళా ప్రభుత్వ కళాశాలలో లిటరరీ ఫోరం జరిగింది. అరసం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె కరుణశ్రీ అతిథులకు స్వాగతం పలికారు. విద్యార్థి నులు శ్రీలక్ష్మీ , అలేఖ్య ప్రార్థన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు గిరి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఘనచరిత్ర కలిగిన ప్రాంగణంలో సాహిత్య అకాడమీ తొలితరం తెలుగు రచయి తల గ్రంథా లపై ప్రముఖులు ప్రసంగాలు ఏర్పాటు చేసి విద్యార్థినులకు స్ఫూర్తి కలిగిం చటం చాలా సంతోషం అన్నారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ సమన్వయ కర్తగా సభకు అధ్యక్షత వహించి సాహిత్య అకాడమీ దేశంలోని ఎక్కడో ఒకచోట ప్రతి రోజూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహి స్తోందన్నారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బాల సాహిత్య వేత్త డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ విశిష్ట అతిథిగా హాజరై భాష సాహిత్యాల గురించి పిల్లలు తెలుసు కోవలసింది ఎంతో వుందన్నారు. 1978 లో సాహిత్య అకాడమీ అవార్డ్ పొందిన దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వంపై గుంటూరు నుండి విచ్చేసిన డాక్టర్ దివిజాదేవి ప్రసంగిస్తూ భావ కవిత్వ పథ నిర్దేశకుడు, భావ కవిత్వానికి నిలువెత్తు సంతకం కృష్ణశాస్త్రి అన్నారు. వీరి రచనలో వస్తువులు ఆత్మాశ్రయం, వేదన, ప్రకృతి, విరహం తో మొదలై మానవతా వాదం, జాతీయతావాదం చివరిగా అభ్యుదయ వాదంతో ముగుస్తా యన్నారు. 1965లో అవార్డు అందుకున్న రాయప్రోలు సుబ్బారావు రచన మిశ్రమంజరిపై విడవలూరు ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధినేత డాక్టర్ పద్మప్రియ కలగూర గంపలాంటి పలురకాల రుచులున్న పండ్ల బుట్ట మిశ్రమ సంపుటి అన్నారు. ఈ ఖండ కృతిలో భావకవిత్వ లక్షణాలుగా చెప్పు కున్న ప్రణయకవిత్వం, ప్రకృతి కవిత్వం, దేశ భక్తి కవి త్వం, సంఘ సంస్కరణ కవిత్వం , స్మృతి-స్తుతి కవిత్వాలు మనకు కనిపిస్తాయన్నారు. 1964లో అవార్డ్ పొందినగుర్రం జాషువ రచన క్రీస్తు చరిత్రపైకోటకు చెందిన తెలుగు ఉపాధ్యా యుడుకవి డాక్టర్ పెళ్ళూరు సునీల్ మాట్లాడుతూ జాషువ కవిత్వం జీవితం మనకు ఆదర్శనీయాలు అన్నారు. కులాల పంజరాలలో చిక్కుకొని అల్లాడిపోతున్న సమాజాన్ని సాహిత్యంతో ఉద్ధరించిన మహాకవి జాషువా 1963 లో క్రీస్తు చరిత్ర కావ్యాన్ని రచించారు. క్రీస్తు చరిత్రలో అవసరం ఉన్నచోట అద్భుతమైన పద్యాలతో కథకు పరిపుష్టి చేకూర్చారని పద్యాలు గానం చేసి అలరించారు. కేవలం ఆధ్యాత్మిక విషయాలే కాక సామాజిక చైతన్యాన్ని కూడా ఈ గ్రంథంలో పొందుపరిచారని ప్రశంసించారు. 1969 అవార్డ్ గ్రహీత తుమ్మల సీతారామమూర్తి రచన మహాత్మకథ గురించి డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య సంక్షిప్త పరిచయం చేసి వందన సమర్పణ చేశారు. అరసం కోశాధికారి అన్నం శివకృష్ణ , కవి శ్రీమన్నారాయణ, దొడ్ల కౌశల్యమ్మ, మహిళా కళాశాల విద్యార్థినులు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు.

# తెలుగు గ్రంథాలను అధ్యయనం చేయాలి

**నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే :** తెలుగు గ్రంథాలను విద్యార్థులు అధ్యయనం చేయాలని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. కరుణశ్రీ సూచించారు. మంగళవారం నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో భాషా సాహిత్యంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, డీకే కళాశాల తెలుగు శాఖ అధినేత డాక్టర్ పద్మప్రియ, కవులు శివకృష్ణ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రచయితలు**

CS Scanned with CamScanner

# 'డీకేడబ్ల్యూ'లో లిటరరీ ఫోరం



నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో లిటరరీ ఫోరంను కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ సౌజన్యంతో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కవి పెరుగు రామకృష్ణ, బాల సాహిత్యవేత్త గంగిశెట్టి శివకుమార్, డాక్టర్ దివిజాదేవి, విడవలూరు కళాశాల తెలుగు అధ్యాపకులు పద్మప్రియ, కోట పాఠశాల ఉపాధ్యాయులు సునీల్, వెంకటప్పయ్య, అరసం కోశాధికారి శివకృష్ణ, కవి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.